www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 23 ఆగస్టు 2024
5

ఇఎస్ఐ ఐపి ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలో ఇఎస్ఐ ఐపి ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య కోరారు. గురువారం ఇఎస్ఐ జిల్లా మేనేజర్ ఉదయ భాస్కర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఇఎస్ఐ కార్డు ఉన్న కార్మికులు ఎక్కువమంది ఉన్నారని తెలిపారు. వారికి ఏదైనా అత్యవసరం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. వారికి వచ్చే వేతనం అంతంత మాత్రమేనని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలు తీవ్రమైనప్పుడు డబ్బులు సరిపోక అధికంగా చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన కడప జిల్లాలో ఐపి హాస్పిటల్ ఏర్పాటు చేస్తే కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే ఆర్థిక ఇబ్బందుల నుంచి కూడా బయటపడే వెసులుబాటు కలుగుతుందని చెప్పారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్ తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కడప జిజిహెచ్ ఆప్కాస్ యూనియన్ ఉపాధ్యక్షులు బి.బాలాజీ రావు పాల్గొన్నారు.

ఉపాధి రికవ'రీ'!

- పనులు సరే...నిధుల పక్కదారి సంగతేమిటో
- కడప జిల్లాలో రూ.60 లక్షలు దుర్వినియోగం
- అన్నమయ్య జిల్లాలోనూ అయోమయమే
- నేడు మైసూరివారిపల్లి గ్రామసభకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ఉపాధి హామీని నిధుల దుర్వినియోగం వేధిస్తోంది. 2006 ఫిబ్రవరి రెండున అనంతపురం జిల్లా నార్పల మండలం బండపల్లి గ్రామంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఏటా సోషల్ ఆడిట్ సక్రమంగా చేయకపోవడంతో వేజ్, మెటీరియల్ నిధుల చెల్లింపుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఉపాధి హామీ పథకం ప్రారంభంలో ఆయా పంచాయతీ కార్యాలయాల ముంగిట టెంట్లు వేసి బహిరంగంగా సోషల్ ఆడిట్ నిర్వహించారు. అనంతరం సోషల్‌ఆడిట్ అనే ప్రక్రియ ఒకటి ఉంద నే సంగతే తెలియని పరిస్థితిని కల్పించారు. ఫలితంగా ఏటా వందల కోట్ల ఉపాధి హామీ కేటాయింపుల్లో రూ.కోట్ల పక్కదారి పట్టాయనే విమర్శలు ఉన్నాయి. సోషల్ ఆడిట్ యంత్రాంగం రూ.లక్షలు మాత్రమే పక్కదారి పట్టినట్లు పేర్కొంటోంది. వాస్తవాల్లోకి వెళ్లి లోతుగా పరిశీలిస్తే ఏ స్థాయిలో నిధులు దుర్వినియోగం చేశారనే విషయం తెలుస్తుందనే వాదన వినిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం మైసూరి వారిపల్లి గ్రామసభకు రానున్న నేపథ్యంలో...

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాల్లో ఉపాధి హామీ పనుల్లో వేగం మందగించింది. 2024-25 ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో చిన్న, సన్నకారు రైతాంగం సాగు పనుల్లో నిమగ్నమైంది. ఫలితంగా కడప జిల్లాలో రోజుకు మూడు వేల మంది మాత్రమే హాజరవుతున్నారు. కడప జిల్లాలో 2, 22,297 జాబ్‌కార్డులు ఉన్నాయి. 1.90 లక్షలు యాక్టివ్ కార్డులు ఉన్నాయి. 1.38 లక్షల మంది ఉపాధి పనులకు హాజరయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు 22 నాటికి కడప జిల్లాలో 61 లక్షల పనిదినాలు కల్పించడమైంది. మరో 70 లక్షల అదనపు పని దినాల కల్పనే లక్ష్యంగా ఉపాధి హామీ యంత్రాంగం ముందుకు సాగుతోంది. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం మైసూరివారిపల్లి గ్రామ సభకు హాజరు కానున్నారు. ఉపాధి హామీ పనుల పట్ల అవగాహన కల్పించడం, గతేడాది, ప్రస్తుత, రాబోయే ఏడాదికి ఉపాధి హామీ పనుల ప్రణాళికల్ని సమీక్షించాలనే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ పనుల్ని సమీక్షించడం, లోటుపాట్లు సవరించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీని మరింత క్రియాశీలం చేయనున్నారు. జిల్లా పంచాయతీ, డ్వామా జిల్లా ఉన్నతాధికారులు సంయుక్తంగా గ్రామ సభల ఏర్పాట్లు చేశారు. కడప జిల్లాలో 562, అన్నమయ్య జిల్లాలో 501 గ్రామసభల నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. కలెక్టర్, డ్వామా, జిల్లా పంచాయతీ అధికారులు ఆయా ప్రాంతాల్లోని గ్రామ సభలకు హాజరు కానున్నారు. వీరందరూ గ్రామసభల్లో ఉపాధిహామీ పనులను దగ్గరగా పరిశీలించి లోటుపాట్లను సవరించే ప్రయత్నం చేయడం గమనార్హం.

జిల్లాలో 19 ఏళ్ల ఉపాధి హామీ పథకం ప్రస్తానంలో 18 సార్లు సోషల్ ఆడిట్ చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రూ.60 లక్షలు మాత్రమే పక్కదారి పట్టినట్లు చెబుతుతున్నారు. వాస్తవాల్లోకి వెళ్లి పరిశీలిస్తే రూ.కోట్లు స్వాహా చేశారనే విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తు న్నాయి. కూలీల స్థానంలో యంత్రా లను ఉపయోగించడం ద్వారా పెద్దఎత్తున ఉపాధి నిధులను స్వాహ చేశారనే విమర్శలు కొల్లలు. అన్నమయ్య జిల్లాలో ఉపాధి నిధుల దుర్వినియోగం చోటు చేసుకుందనే విమర్శలు పెద్దఎత్తున ఉన్నాయి. ఉపాధి హామీ నిధులను కొల్ల గొట్టిన వారి నుంచి రికవరీ యంత్రాంగం ఏమి చేస్తు న్నదన్నదనే ప్రశ్న వేధి స్తోం ది. అంబుడ్స్‌మెన్ విభాగం ఎటువంటి విధులు నిర్వహిస్తుందో ఎవరికీ తెలి య డం లేదనే విమర్శ వినిపిస్తోంది. ఇటువంటి అపరిష్కృత సమస్యలను పరిష్క రిస్తేనే ఉపాధి హామీ పథకం మరింత ఉపయోగకరంగా మారుతుందని చెప్పవచ్చు.

ఇసుక పంపిణీ విధానాన్ని

పక్కాగా అమలు చేయండి

- కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ శివశంకర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్లో జెసి అదితిసింగ్‌తో కలిసి జిల్లాల్లో స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుక పంపిణీపై తహశీల్దార్, ఎంపిడిఒ, డిజిటల్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పార దర్శకంగా పంపిణీ జరగాలన్నారు. జిల్లాలో మొత్తం 11 స్టాక్ పాయింట్లు ఉండగా అందులో 6 స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక పూర్తిగా అయిపోయిందన్నారు. మిగిలిన ఐదు స్టాక్ పాయింట్లలోని పగడాలపల్లి (పెండ్లిమర్రి మండలం) మండలం ఎర్రబెల్లి (వి.ఎన్ పల్లిమండలం) కె. వెంకటాపురం, పి అనంతపురం (కొండాపురం మండలం) జ్యోతి (సిద్దవటం మండలం) వద్ద 82422 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఇసుకను బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. బుకింగ్ చేసుకునేందుకు ప్రొఫార్మా డిజిటల్ అసిస్టెంట్ దగ్గర అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రొఫార్మాలో వినియోగదారుడు ఆధార్, మొబైల్ నెంబరు, ట్రాన్స్‌పోర్టు వెహికల్ నెంబరు, ఎందు కోసం వినియోగిస్తున్నారు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. నేరుగా స్టాక్ యార్డ్ ల వద్ద కూడా ఇసుకను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇసుక బుకింగ్ సంబంధించిన పేమెంట్లు మాత్రం ఇసుక డిపోల దగ్గరే చేయాలన్నారు. ఇసుక పూర్తిగా ఉచితమని కేవలం రవాణా ఛార్జీలు మాత్రమే తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇసుక విధానంలో గత ప్రభుత్వంతో పోల్చుకుంటూ ప్రజల వద్ద నుండి ఫీడ్ వ్యాకులు తీసుకోవాలని తహశీల్దార్, ఎంపిడిఒలను ఆదేశించారు. కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ ఆర్‌ఐ విమల, డిటిసి మీరా ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, జడ్‌పిసిఇఒ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్, జెసి అదితిసింగ్

చట్టబద్ధంగా ఇసుక సరఫరా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇసుక పంపిణీ విధానం జిల్లాలో చట్టబద్ధంగా, సజావుగా, సులభతరంగా సాగేలా అన్ని రకాలుగా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని విసి హాలులో ఎస్‌పి హర్షవర్ధన్ రాజుతో త్వరలో అమలు కానున్న నూతన ఇసుక పాలసీ అంశాలపై పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇసుక సరఫరా సంబందిత అంశాలకు సంబంధించి 08562 246344 కంట్రోల్ రూమ్ నెంబర్‌కు కాల్ చేసి సమాచారాన్ని స్వీకరించడం, లేదా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొబైల్ పార్టీలు, అన్ని స్టాకు పాయింట్లు, ఇసుక రీచుల వద్ద సిసి కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణను అమలు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఇల్లీగల్ ఇసుక సరఫరా జరగకుండా అరికట్టడం జరుగుతుందన్నారు. సమావేశానికి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎఎస్‌పి వెంకట్రాముడు, శాండ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ విమలమ్మ హాజరయ్యారు.

జూనియర్ డాక్టర్ హత్యాచారానికి నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి - కడప అర్బన్

కొలకత్తాలో జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యకు నిరసనగా జన విజ్ఞాన వేదిక ఆధ్వరంలో ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా విభాగం నాయకులు సునీత, సరస్వతి మాట్లాడుతూ మహిళలపై దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వాలు కఠిన శిక్షలు విధించాలన్నారు. మహిళలపై లైంగిక దాడులు, హత్యాచారాలు చేసిన వారిని కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు. ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి నిరసనను ఉద్దేశించి సంఘీ భావం తెలుపుతూ అత్యాచారాన్ని తీవ్రంగా ఖండించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర రాహుల్ మాట్లాడుతూ మణిపూర్, కోల్ కోతా డాక్టర్ లాంటి మహిళలపై లైంగిక దాడుల సంఘటనలు నిత్యం సమా జంలో చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు పాలనలో విఫలమైనట్లేనని తెలిపారు. కార్యక్రమంలో కామేశ్వరమ్మ, మధుసూధన్,విద్యార్థినులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోటిరెడ్డి సర్కిల్ వద్ద మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

వివేకానంద మహిళా కళాశాల విద్యార్థులు ర్యాలీ

పశ్చిమబెంగాల్ రాష్ట్రం కొలకత్తాలో మెడికల్ కళాశాల విద్యార్థిపై అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా గురువారం నగరంలోని వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), శ్రీ వివేకానంద బాలికల జూనియర్ కాలేజ్ కడప విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వై జంక్షన్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్ మీదుగా కోటిరెడ్డి సర్కిల్ వరకు నిర్వహించారు. అక్కడ విద్యార్థులు మానవహారం చేపట్టారు. ఇలాంటి సంఘటన భవిష్యత్తులో జరగకుండా చూడాలని కోరారు. అదే విధంగా మెడికో కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు ర్యాలీలో కరస్పాండెంట్ డి.ఎస్.ఆర్. మనోహర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎన్.పి. మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ కలందర్, శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపల్ నాగమణి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పి. మస్తాన్ బి, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

- ధార్మిక సంస్థల ఆస్తుల పరిరక్షణ కమిటీ ఏర్పాటు
- జిల్లా కన్వీనర్ బాబు బాయ్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ 1995 సవరణలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ధార్మిక సంస్థల ఆస్తుల పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ సయ్యద్ అహ్మద్‌బాష (బాబుబాయ్) అన్నారు. గురువారం స్థానిక రహమతియా ఫంక్షన్ ప్యాలెస్‌లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల భాష, సాంస్కృతిక,ఆర్థిక, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ధార్మిక కార్యక్రమాల కోసం దూరదృష్టితో పూర్వికులు తమ ఆస్తులను వక్ఫ్ చేశారని తెలిపారు. ఈ భూములను రక్షించి మైనార్టీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న వక్ఫ్ చేయబడ్డాయో ఆ ఉద్దేశాన్ని పాలకులు విస్మరించారని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు 'అపరిమిత అధికారాల'కు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లుని తీసుకువచ్చిందనేది అసంబద్ధం అయితే, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు ఆందోళన చేయడంతో, జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని కేంద్రం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇదిలా ఉంటే ఎన్‌డిఎ మిత్రపక్షాలైన టిడిపి, జెడియు ఈ బిల్లుకు లోక్‌సభలో మద్దతు ప్రకటించాయని చెప్పారు. క్షేత్రస్థాయిలో మాత్రం నితీష్ కుమార్‌కి చెందిన జెడియు పార్టీలో 'వక్ఫ్ బిల్లు' చీలికలు వచ్చినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. ఈ బిల్లుపై జెడియు పార్టీ నేతలు రెండుగా చీలిపోయారని తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్తించుకోవాలన్నారు. వక్ఫ్ భూముల్ని లాక్కోవడమే ప్రభుత్వ బిజెపి ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డు ఆస్తులే కాకుండా భవిష్యత్తులో ఇతర ధార్మిక హిందూ, క్రిస్టియానిటీ సంస్థలకు చెందిన ఆస్తులను సైతం కైవసం చేసుకుంటారని హెచ్చరించారు. ధార్మిక సంస్థల ఆస్తుల పరిరక్షణ కమిటీ కన్వీనర్‌గా సయ్యద్ అహ్మద్ బాషా (బాబు భాయ్), కమిటీ సభ్యులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి పి.చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్, టిడిపి నాయకులు విఎస్ అమీర్ బాబు, జమాయితే ఇస్లాం రహమతుల్లా, మౌలానా మశీవుల్లా, మౌలానా అక్బర్ అలీ రశ్మిది, కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ, షేక్. ఇషాక్ అలీ, ముస్లిం పర్సనల్ లా బోర్డ సభ్యులు మౌలానా జాకీర్ హుస్సేన్, సయ్యద్ హిదాయతుల్లా, అక్బర్ అలీ, దస్తగిరి ఎన్నుకున్నారు. నగర కమిటీగా చాంద్‌బాషా, రామ్మోహన్, కె.సి.బాదుల్లా, మక్బూల్, ఎస్.కె. మైనుద్దీన్, చాంద్ బాష, జహీర్, మౌలానా షబ్బీర్, అహ్మద్, డాక్టర్ నాదిం ఉద్దీన్, అబ్దుల్ అమీద్ , ఇలియాస్ బాష, ముఫ్తీ రాహిముల్లాఖాన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బాబుబాయ్

రేపటి నుంచి అండర్-23 క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - కడప

కడపలోని వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియం, కెఎస్ఆర్ క్రికెట్ మైదానంలో ఎసిఎ సౌత్ జోన్ అండర్-23 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు వారు తెలిపారు. టోర్నమెంట్ లో సౌత్ జోన్‌కు చెందిన కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం పాల్గొంటున్నట్లు తెలిపారు.

సామాజిక సేవే లక్ష్యం

ప్రజాశక్తి- కడప అర్బన్

సమాజసేవే లక్ష్యమని సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్ అన్నారు. మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వారోత్సవాల భాగంగా గురువారం కడపలో భారీ ఎత్తున శాంతి ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థుల నిర్దేశించి డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సమాజానికి మనం అండదండగా నిలవాలని, అప్పుడే శాంతి సౌకర్యాలు వెల్లివిరుస్తాయని వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో 2004వ సంవత్సరంలో మానవతా సంస్థ ఆవిర్భవించిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 119 శాఖల్లో దాదాపు 80000 మంది పైగా సభ్యులతో ఈ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అని ప్రభాకర్ పేర్కొన్నారు. ఉచిత అంబులెన్సులు, శాంతి రథాలు, బాడీఫ్రిజర్, పేద విద్యార్థులకు సహాయం లాంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు మానవతా సంస్థ చేస్తోందని తెలిపారు. అందుకు ఈ సంస్థ వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి, డైరెక్టర్ రామాంజనేయరెడ్డి కారకులని తెలిపారు. శాంతి ర్యాలీ కార్యక్రమంలో మానవతా కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న మావత సంస్థ సభ్యులు

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి

విద్యుత్ ఘటన బాధితులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని బెల్లమండి వీధిలో బుధవారం చోటు చేసుకున్న విద్యుత్ ఘటనలో మృతి చెందిన, చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం తరపున కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అద్నాం కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చికిత్స ఉచితంగా అందించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రోధిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన రహిమాన్ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - చాపాడు : మైదుకూరులో తెలుగు గంగ ప్రాజెక్టు ఆవరణలో ఉల్లి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకూమార్ యాదవ్‌కు గురువారం విజయవాడలో రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కెపి ఉల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉల్లి పరిశో ధన కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే జలవనరుల శాఖ కార్యదర్శి సాయిప్రసాద్‌తో చర్చించారని తెలిపారు. భూమిని జలవనరుల శాఖ నుంచి రెవెన్యూ శాఖకు అప్పగింతకు అంగీకారం తెలిపారన్నారు

జగన్ పాలనంతా భూకబ్జాల మయం

- టిడిపి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

జగన్ ఐదేళ్ల పాలనంతా అవినీతి, భూ కబ్జాల మయంతో వ్యవస్థలన్ని సర్వ నాశనం చేశారని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీని వాసరెడ్డి విమర్శించారు. గురు వారం గాయత్రి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే సంక్షేమం, అభివృద్ధి ప్రజలు చూస్తున్నామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, పంటల సాగుకు నీరు అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు పరిచే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అధికారంలోకి వచ్చి రాగానే పింఛను పెంచి ఇచ్చామని గుర్తు చేశారు. త్వరలో అన్న క్యాంటీన్లు కడపలో ప్రారంభిస్తామని, మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం అమలవుతుందన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో 6 వేల ఎకరాలు పరిశ్రమల స్థాపనకు సౌకర్యంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది అని తెలిపారు. కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు అయితే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగులు ఆశలు పెట్టుకున్న కడప ఉక్కును జిందాల్‌తో పూర్తి చేయించి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమ నెలకొల్ప లేదని విమర్శించారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన బాలుని కుటుంబానికి రూ. ఐదు లక్షలు, గాయపడ్డ బాలుని కుటుంబానికి రూ. 2 లక్షలు ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియో చెక్కులను అందిస్తామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

టిడిపి డివిజన్ ఇన్‌ఛార్జులకు సన్మానం

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి కడప నగర 29వ డివిజన్‌కు మహమ్మద్ బాష, 30 వ డివిజన్‌కు జియా ఉద్దిన్‌ను ఇన్‌ఛార్జులుగా నియమించిన సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు వారిని ఘనంగా సత్కరించారు. గురువారం స్థానిక డాక్టర్ ఖలీల్ బాష వీధిలోని 29,30 డివిజన్ల ఉమ్మడి కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సన్మాన గ్రహీతలు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవికి కృతజ్ఞతలు తెలి పారు. 29, 30 డివిజన్ లలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో తమ డివిజన్లు ముందు వరుసలో నిలపేందుకు పోటీ పడి పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో షాకిరా, రమేశ్ బాబు, ఇమ్రాన్,షేక్షా, ముజ్తబా, దావుద్, గౌస్, బూత్ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డివిజన్ ఇన్‌ఛార్జులను సన్మానిస్తున్న కార్యకర్తలు

దాడి కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-కడప : దాడి కేసు విషయంలో నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తూ గురువారం జిల్లా కోర్టులోని ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్‌కోర్టు జడ్జి తీర్పు వెల్లడించారు. వివరాలు.. పులివెందులకు చెందిన నల్లపురెడ్డి చెన్నకేశవరెడ్డి భూమిలో ఎస్. రామాంజనేయరెడ్డి పొట్టేలు మేపుకుంటూ ఉండేవాడు. తమ పొలంలో పొట్టేలు మేపుకోవద్దని చెన్నకేశవరెడ్డి చెప్పాడు. దీంతో రామాంజనేయరెడ్డి 2017 జులై నెల 4న చెన్నకేశవరెడ్డిపై పులివెందులలో టీ- జంక్షన్ వద్ద దాడికి పాల్పడ్డారు. దీనిపై కోర్టులో చెన్నకేశవరెడ్డి కేసు వేశారు. రాజీకి ఒప్పుకోకపోవడంతో రామాంజనేయరెడ్డి అతనిపై హత్య ప్రయత్నం చేశారు. దీంతో బాధితుడు మళ్లీ కేసు పెట్టారు. ఈ కేసు విచారణ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో గురువారం జరిగింది. కంప్లయింట్ దారుడైన చెన్నకేశవరెడ్డి తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు. శేషయ్య ముద్దాయి తరుపున న్యాయవాది ఎన్. చిన్నయ్య వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత జడ్జి తీర్పును వెల్లడించారు. దాడికి పాల్పడ్డ రామాంజనేయరెడ్డికి ఐదు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

డిష్ కేబుల్ నెట్‌వర్క్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం : విద్యుత్ ఎస్ఇ

ప్రజాశక్తి - కడప

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల జరిగిన ప్రమాదం కాదని, పూర్తిగా డిష్ కేబుల్ నెట్‌వర్క్ వారే బాధ్యులని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ అన్నారు. గురువారం విద్యుత్ భవన్ లోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దరు విద్యార్థులు సైకిల్ పై మధ్యాహ్నం ఒకటిన్నర గంటల ప్రాంతంలో బడికి వెళుతున్న క్రమంలో పాఠశాల వీధిలోకి మలుపు తిరిగే ప్రాంతంలో తెగిపడి చెట్టు పైనుండి వేలాడుతూ రోడ్డు మీద ఉన్న డిష్ కేబుల్‌తో జత చేయబడిన జిఐ వైరు సైకిల్ వెనుక పై కూర్చున్న విద్యార్థి కాలికి తగిలి అది చక్రాలలో ఇరుక్కుపోయి సైకిల్ అలానే ముందుకు ముందుకు ఈడ్చుక పోవడం వల్ల జిఐ వైరు విద్యుత్ ప్రవహిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న హెచ్ జి ఫ్యూజ్ సెట్ వద్ద 11 కెవిలైన్‌కు తగలడం వల్ల విద్యుత్ ప్రవాహం జరిగి పిల్లలిద్దరూ విద్యుత్ ఘాతానికి గురయ్యారని పేర్కొన్నారు. ప్రమాదం జరగక ముందు ఆ ప్రాంతంలో డిష్ వైర్ వారు పనిచేసే క్రమంలో వైరు తెగిపడిపోయిందని అక్కడివారు తెలియజేశారు. అనధికార డిష్ వైర్లు, నెట్‌వర్క్ కేబుల్‌లను తొలగించాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే అనధికారి కేబుళ్లను తొలగించడంలో నిమగ్నమయ్యారని చెప్పారు. తొలగించుటలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. ప్రజల సహకారం లేనిదే విద్యుత్ ప్రమాదాలు నివారించలేమని అని తెలిపారు. ప్రమాదకరంగా వాలిపోయిన విద్యుత్ స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు వంటి సమస్యలుంటే పరిష్కరించడానికి వాట్సాప్ నెంబర్ 9440814264లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఇ

తహశీల్దార్ కార్యాలయం వద్ద మొక్క నాటుతున్న ఎంపిడిఒ, ఉపాధి సిబ్బంది

ప్రతి పంచాయతీలోనూ మొక్కలు నాటాం

- ఎంపిడిఒ శివప్రసాద్

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలోని ప్రతి పంచాయతీలో ఒక మొక్క నాటామని ఎంపిడిఒ శివప్రసాద్ తెలిపారు. తల్లి పేరు మీద ఒక చెట్టు నాటండి కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఒక మొక్క నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటామన్నారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద మొక్క నాటామన్నారు. కార్యక్రమంలో ఎపిఒ వసంతకుమార్, దువ్వూరు సర్పంచ్ చెన్నరాయుడు, దువ్వూరు పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ చేస్తున్న అంబటి శివారెడ్డి

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని సుంకులగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో అదే గ్రామానికి చెందిన అంబటి శివారెడ్డి గురువారం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. పలకలు, చూచిరాత పుస్తకాలు, నోట్ బుక్స్, డ్రాయింగ్, కల రింగ్ బుక్స్, క్రేయన్స్ అందజేశారు. అలాగే విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థుల చదువుకు సహకరించిన అంబటి శివారెడ్డికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నాగ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు వరలక్ష్మి, వహీదా పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాద బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- కడప నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అఫ్జల్ ఖాన్

ప్రజాశక్తి - కడప

ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శిస్తున్న అఫ్జల్ ఖాన్

కడప నగరం బెల్లంమండివీధిలో విద్యుత్ వైర్లు తగిలి బాలుడు మృతి చెందడం, మరోబాలుడు గాయపడటం బాధాకరమని కడప నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అఫ్జల్‌ఖాన్ తెలి పారు. ఈ ఘటనపై పూర్తిగా విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కడప నగరం బెల్లంమండి వీధిలో ఇద్దరు బాలురు విద్యుత్ షాక్‌కు గురైన చోటుకు వెళ్లి పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద పుటంచుల్లో కడప నియోజకవర్గం ఉందన్నారు. విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారాయని అన్నారు. ప్రయివేట్ వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్లను రోడ్లమీద పెట్టుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాణనష్టాన్ని పూడ్చలేం కానీ మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.20 లక్షలు, గాయపడిన విద్యార్థికి రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

మృతుడి కుటుంబానికి రూ.15 లక్షలు చెల్లించాలి

ప్రజాశక్తి - కడప

విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన బాలుడు రెహమాన్ కుటుంబానికి రూ.15 లక్షలు, అలాగే గాయపడిన మరో విద్యార్థి వైద్య చికిత్సలకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేయాలని రాజకీయవేత్త షేక్ నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కడప నగరం బెల్లం మండి వీధికి చెందిన ఇద్దరు విద్యార్థులు విద్యుత్ ఘాతానికి గురైన ఘటనలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం, మరో అబ్బాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, చనిపోయిన విద్యార్థి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలన్నారు.

క్రైం కార్నర్

పది ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - వల్లూరు

కడప–తాడిపత్రి జాతీయ రహదారి పాపాఘ్ని నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది ట్రాక్టర్లను గురువారం సీజ్ చేసినట్లు ఎస్ఐ సంజీవరాయుడు తెలిపారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న నదుల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ పేర్కొన్నారు.

పోలీసులు సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

మారని లింగాలదిన్నె వంక పరిస్థితి

లింగాలదిన్నె వంకలో దర్శనమిస్తున్న బండరాళ్ల చప్పట

ప్రజాశక్తి - మైదుకూరు (చాపాడు)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల పరిధిలో వచ్చే గొల్లపల్లె–లింగాలదిన్నె గ్రామాల మధ్య ఉన్న వంకపై బ్రిడ్జి లేక పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. లింగాలదిన్నె వద్ద గోడేరు వంక ఉంది. ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బండరాళ్ల చప్పట మాత్రమే ఇప్పటికీ దర్శనమిస్తోంది. మైదుకూరు మున్సిపాలిటీ ఏర్పడి పదేళ్లు కావస్తున్నా ఇప్పటికీ ఈ వంకపై హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటుకు నోచుకోవడంలేదు. దీంతో వర్షం వచ్చిన సందర్భంలో ఆయా గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో మైదుకూరుకు చేరుకోవాలంటే వనిపెంట మీదుగా రావలసిన పరిస్థితి. సాధారణ రోజుల్లో కూడా వంకలో కొద్దిపాటి నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2014లో మున్సిపాలిటీ ఎన్నికలు జరిగిన తర్వాత కూడా ఈ బ్రిడ్జికి మోక్షం కలగలేదు. ఈ రహదారి వెంబడి వెంకటాపురం, గొల్లపల్లె, లింగాలదిన్నె, కోనాయిపల్లి, ఉత్సలవరం గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఈ రెండు వార్డులకు సంబంధించి ప్రధాన సమస్య అయిన హైలెవెల్ బ్రిడ్జి త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపాలిటీ ఏర్పడక మునుపు ఈ గ్రామాలు గ్రామ పంచాయతీలుగా కొనసాగేవి. గ్రామ పంచాయతీలకు సర్పంచులుగా ఉన్న ఈ రోజుల్లో కూడా ఈ వంక పై హైలెవెల్ బ్రిడ్జికి ఎవరు సహకరించలేదు. అంతేకాకుండా చిన్న గ్రామ పంచాయతీలు కావడంతో సాధారణ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం లేకుండా పోయింది. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ప్రత్యేక నిధులతో హైలెవెల్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తారని ప్రజలు భావించారు. అయితే ప్రజల అవసరాలను, ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారులు గుర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా లింగాలదిన్నె రహదారికి ఇబ్బందికరంగా ఉన్న వంకపై హై లెవెల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసే దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తనిఖీ కేంద్రం.. అంతా అవినీతి మయం

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయం, అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది ఉండదు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే చూస్తూ ఊరుకోబోమంటూ ప్రభుత్వ పెద్దలు పదేపదే హెచ్చరిస్తున్నా సిబ్బందిలో మాత్రం ఏ మాత్రం మార్పు కనిపించడం లేదు. వివరాల్లోకెళ్తే.. మండలం పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించి తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం వద్ద తనిఖీలు నామమాత్రంగా జరుగుతుంటాయి. ఒక్కోసారి తనిఖీలు అస్సలు ఏమాత్రం చెయ్యరు. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధి వరి ధాన్యం, పత్తి, పసుపు ఉత్పత్తులను అమ్మకాలకు తీసుకెళ్లాలన్నా కొంత రుసుం చెల్లించి రసీదు ఇవ్వాలి. రావులపల్లి సమీపంలోని పెట్రోల్ బంక్ ఎదురుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం వద్ద సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు రైతుల నుంచి వాహనదారుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. డబ్బు కోసం వాహనాల వెంబడి వెంటపడుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని కొందరు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. రైతుల వద్ద వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి డబ్బు వసూలు చేస్తున్నా రసీదులు ఇవ్వడం లేదని, రసీదు అడిగితే వ్యవసాయ ఉత్పత్తులను సీజ్ చేస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొందరు రైతులు ఆవేదన వ్యక్త పరుస్తూ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి తనిఖీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘాను ఉంచి సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - ముద్దనూరు

కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి సూచించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి సమీపంలో కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే, బ్యాంకు సిఇఒ రాజామణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార బ్యాంకు స్వయం ఉపాధి నిమిత్తం మహిళలకు ఆర్థికసాయం అందిస్తుందన్నారు. ఉన్నత విద్య, విదేశీ విద్య, చిరు వ్యాపారులకు బంగారంపై రుణాలు ఇస్తుందన్నారు. గృహ నిర్మాణాలు, వాహనాలకు రుణాల సౌకర్యం కల్పిస్తుందన్నారు. వాహన రుణం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తూ మరణిస్తే ఆ రుణం మాఫీ చేసే సౌలభ్యం బ్యాంకు కల్పించిందన్నారు. కార్యక్రమంలో కూటమి మండల నాయకులు డాక్టర్ మధుసూదనరెడ్డి, నాయకులు అలిషేర్, యువ నాయకులు కటికరెడ్డి గుణవంత రెడ్డి, మండల అధ్యక్షులు సురేంద్ర నాథ్‌రెడ్డి, తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ చంద్రమౌళీశ్వర్, సిఐ దస్తగిరి, సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి వరద కిషోర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్, కార్యకర్తలు వినోద్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

ముద్దనూరు : బ్యాంకు సంచిని ఖాతాదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే, సిఇఒ

ఎర్రగుంట్ల : యర్రగుంట్లలో గురువారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభించారు. ముఖ్యఅతిధిగా జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న ఖాతా దారులందరూ ఈ బ్యాంకు సేవలను సద్వినియోగించు కోవాలని కోరారు.

రుణాలతో మహిళలు పురోభివృద్ధి సాధించాలి

మండల సమాఖ్య సమావేశంలో సభ్యులు, అధికారులు

ప్రజాశక్తి - చాపాడు

మహిళా సంఘాలు రుణాలతో పురోభివృద్ధి సాధించాలని ఎంపిడిఒ శ్రీధర్‌నాయుడు కోరారు. మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు పి.మరియమ్మ అధ్యక్షతన గురువారం మహాసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ అన్ని సంఘాలు రుణాలు పొంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎపిఎం వెంకటరమణ మాట్లాడుతూ సమావేశంలో గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఆర్థిక లావాదేవీలు వివరించారు. ఇప్పటి వరకు మండల సమాఖ్య ఆదాయం రూ.85.85 లక్షలని తెలిపారు. 2023– 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.7,21,754 ఉందన్నారు. గడచిన సంవత్సరంలో బ్యాంకు లింకేజ్, స్త్రీనిధి సంఘాలకు లక్ష్యంగా ఇచ్చిన దానిని పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఇచ్చిన స్త్రీనిధి లక్ష్యం ఇప్పటికే పూర్తయిందన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజ్ అర్హత ఉన్న సంఘాలు సిసిఎల్ ద్వారా రుణం పొందాలని, వ్యక్తిగత రుణాలకు కూడా అవకాశం ఉందన్నారు. అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా పి.మరియమ్మ, కార్యదర్శిగా ఎ.రామలక్ష్మి, కోశాదికారి బి.ఇమాంబి, ఉపాధ్యక్షులు బి.నాగలక్షుమ్మ, కార్యవర్గ సభ్యులుగా ఆర్.గురుదేవి ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. మండలంలోని అన్ని గ్రామ సమాఖ్యల ప్రతినిధులు హాజరు అయ్యారు.

డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ అయ్యవారురెడ్డి

ప్రజాశక్తి - మైదుకూరు

యువత ఎయిడ్స్, డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని పలువురు పేర్కొన్నారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ నారాయణరెడ్డి అధ్యక్షతన రాష్ట్రీయ కిశోర్ స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్, డ్రగ్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ యువత ఎయిడ్స్, డ్రగ్స్ వినియోగించటం చాలా ప్రమాదకరమని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు అంటించుకొనే వ్యాధి అన్నారు. జాగ్రత్తలు తీసుకొని జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని వివరించారు. అడోలిసంట్ కౌన్సిలర్ కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువత పెడదారిన పడకుండా భయాందోళనకు గురి కాకుండా ఏరోజు వర్క్ ఆరోజు చేసుకోవడం వల్ల స్ట్రెస్ నుంచి ఉపశమనం పొందవచ్చున్నారు. ఒక క్రమబద్ధమైన జీవన విధానాన్ని అనుసరించడం, మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం, తప్పనిసరిగా వ్యాయా మం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. మానసిక ఆరోగ్యం పెంపొందించు కొనుటకు యోగా చేయాలన్నారు. చైల్డ్ ఫండ్ ఇండియాకి చెందిన దర్బార్, అమీర్, ఆశా వర్కర్ కొండమ్మ, రెడ్ రిబ్బన్ క్లబ్ కో–ఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి.నరసిం హా రావు, గణితశాస్త్ర అధ్యా పకులు డాక్టర్ ఎస్. నవనీ శ్వర రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు

ప్రజాశక్తి - వేంపల్లె

రికార్డులను పరిశీలిస్తున్న సిద్దయ్య

జ్వరాలు సోకిన ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు చేపట్టాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆదేశించారు. మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. మలేరియా, డెంగీ కేసులపై ల్యాబ్ టెక్నీషి యన్ హరినాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, జ్వరాలు సోకిన వారి రక్తపూతలను సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్‌కు అందజేయాలని సిబ్బందికి సూచించారు. మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్సలు అందించాలని కోరారు. లార్వా సర్వేతోపాటు దోమల నివారణకు సైఫోనోత్రిన్ పిచికారీ చేయాలని కోరారు.

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఇఒ శివప్రసాద్

ల్యాబ్‌ను ప్రారంభించిన ఎంఇఒలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు సూచించారు. ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాణివనంలో గురువారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒ శివప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఆంగ్లంపై పట్టు సాధించడానికి, పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించడానికి, దేశ విదేశాల్లో అనేక కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆంగ్లభాష నైపుణ్యం ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రంగశైలజ, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుమలత, శ్రీనివాసులురెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సలీం, వైస్ చైర్మన్ ఏలియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

ఆంగ్ల భాషలో బోధన నైపుణ్యాలపై బ్రోచర్ విడుదల

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న జిల్లాలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లభాషలో బోధన నైపుణ్యాల మీద వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త డాక్టర్ జయంత్ కశ్యప్ తెలిపారు. వైవీయూలోని ఆర్ట్స్ బ్లాక్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి వర్క్‌షాపుకు సంబంధించిన బ్రోచర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య కె. గంగయ్య, ఆంగ్లశాఖ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ జె. మెర్సీవిజేత, కార్యశాల సమున్వయకర్త డాక్టర్ జయంత కశ్యప్, అకెడెమిక్ కన్సల్టెంట్ పి. చిట్టిబాబు, డాక్టర్ వై. హరిబాబు హాజరయ్యారు.

గ్రామ వీధుల్లో తిరుగుతున్న పోలీసులు

ప్రశాంత వాతావరణంలో జీవించండి

- మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ యాదవ్

ప్రజాశక్తి - దువ్వూరు

ప్రశాంత వాతావరణంలో జీవించాలని మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ యాదవ్ ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని మదిరేపల్లె, నారాయణపల్లె గ్రామాల్లో సిఐ ఆధ్వర్యంలో పోలీసులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. పగ, ద్వేషం వంటివి పెంచుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ప్రజలంతా ఐక్యంగా ఉంటూ జీవించాలని సిఐ కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు వితరణ

ప్రజాశక్తి - వల్లూరు

గంగాయపల్లి పిఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో పూర్వ విద్యార్థి నవీన్ కుమార్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన క్రీడా దుస్తులతో వారిలో నూతన ఉత్సాహం కలుగుతుందన్నారు. అలాగే పూర్వపు విద్యార్థి నవీన్ కుమార్ అభినందించారు. పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి ఇప్పుడు పేద విద్యార్థులకు సహకారం అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. క్రీడా దుస్తులు ఇవ్వడంతో వ్యాయామ ఉపాధ్యాయురాలు సుశీలమ్మ నవీన్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు 'ఉపాధి' గ్రామసభలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల వ్యాప్తంగా ఉపాధి పనులకు ప్రతి పంచాయతీ పరిధిలోనూ శుక్రవారం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఉపాధి హామీ పథకం ఎపిఒ జయభారతి తెలిపారు. ఆమేరకు గురువారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో గ్రామసభలకు సిబ్బంది, ప్రజాప్రతినిధులు తప్పక హాజరై.. ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించాలని వారు కోరారు.

వేముల : మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బీరం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించి, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ఆయా గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామానికి కావల్సిన వసతులు, సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీకి సంబంధించి గత ఏడాదిలో పూర్తి చేసిన పనులు, ఈ ఏడాది చేపట్టబోయే పనులపై గ్రామసభలో చర్చించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గోకులం షెడ్, గ్రావెల్ రోడ్లు, పండ్ల తోటల పెంపకం తదితర అంశాలపై గ్రామసభలో ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

CHANGE OF NAME

I Ganji Sreelakshmi, W/o G. Seshagiri, #2/523, Boreddy st, N.R.Pet, Kadapa, AP. Do here by changed my daughter name from **Gali Sree Bhavagna** to **Gaali Bhavagna (New name)** and my name from G.SriLakshmi to G.Sreelakshmi. Hence forth that I & my daughter may be called as **GAALI BHAVAGNA ; GANJI SREELAKSHMI.**

IN THE COURT OF HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA

O.S.No. 357/2023

State Bank of India, Rep., by its Chief Manager, Yerramukkapalli Branch, Kadapa city, Y.S.R. District.

...Plaintiff

Vs

V.Vijaya Kumari, W/o Chenchuyla Satya Raju, aged about 52 years, D.No.2/287-2, Sastri Nagar, Akkayapalli, Kadapa city, YSR DISTRICT.

...Defendant

NOTICE

The above referred the plaintiff bank has filed suit for recovery in O.S.No. 357/2023, in the above court and same is posted for your appearance on 01.11.2024, at 10:30 A.M. if you're not appear before the Hon'ble Court, the Hon'ble court will take appropriate steps against you.

//By Order of the Hon'ble Court//

G.VENKATESWARA REDDY,
Advocate,
Kadapa.

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication.
OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)
Ist Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/638/2019 24-07-2024

STATE BANK OF INDIA
Versus
SMT.KORAPALA KAVITHA

To
(CD 1) Smt. Korapala Kavitha W/o k. Soma Sekhar Babu, Resident. of D.No.5/842, Proddatur Town, YSR Kadapa District, Andhra Pradesh. -500020
(CD 2) K SOMA SEKHAR BABU S/o K. Subbarayudu Resident of D.No.5/842, Proddatur Town, YSR Kadapa District, Andhra Pradesh. -500020

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/903/2018 an amount of Rs 2251656.40 (Rupees Twenty Two Lakhs Fifty One Thousands Six Hundred Fifty Six And Paise Forty Only) along with pendentellite and future interest @% w.e.f. // till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing,
4. You are hereby ordered to appear before the undersigned on 04/09/2024 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immearatery after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 24/07/2024.

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)